## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు
# పోలీసు శాఖ చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలలో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు150 సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్, అదేవిధంగా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత

మిగతా2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 14 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4




# విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ..

- ఈ కొద్దిరోజులు జాగ్రత్త..
- బర్డ్ ఫ్లూ అంటు వ్యాధి కాదు..
- బర్డ్ ఫ్లూ తో గజగజ వణుకుతున్న ప్రజానీకం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బర్డ్ ఫ్లూ తో గజగజలాడుతున్న ప్రజానీకం. బర్డ్ ఫ్లూ ఉందా లేదా అనే సందేహంతో సతమతమవుతున్న ప్రజానీకం కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో బర్డ్ ఫ్లూ మీద హల్ చల్ చేస్తున్న వార్తలు విన్న ప్రజలు చికెన్ సెంటర్ లకే వెళ్ళటం మానేశారు. చికెన్ సెంటర్లకు చికెన్ కొనేందుకు వెళ్లడం లేదు. నిత్యం చికెన్ సెంటర్లు ప్రజలతో కిటకిటలాడుతూ రద్దీగా ఉండేవి. అలాంటిది బర్డ్ ఫ్లూ నినాదం వినడం వలన చికెన్ సెంటర్లు విలవిల పోతున్నవి. ఆదివారం వచ్చింది అంటే చికెన్ ఉండాలి. అదే కాక పండగ దినాల్లో, ఏదో ఒక సందర్భంలో బంధువులు ఇంటికి వస్తే తొందరగా దొరికేది చికెన్. చికెన్ వండి బంధువులను మెప్పిస్తారు. బర్డ్ నినాదం వినడం వలన చికెన్ కొనటానికి చికెన్ సెంటర్ కు వెళ్లడం లేదు. అందువలన చికెన్ సెంటర్ యాజమాన్యం దివాలా తీస్తున్నది

మిగతా2లో..

## నగరాన్ని పరిశుభ్రంగా
# తీర్చిదిద్దాలి

●2లో

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును కలెక్టర్



## కూసుమంచి మండలంలో
# ఇసుక మాఫియా దందా.?

-పట్టించుకోని రెవిన్యూ, పోలీసు, మైనింగ్

-హైవేలోని హాట్యాతండ వద్ద గల పాలేరు ఏటీ నుండి వందల ట్రాక్టర్ల ఇసుక తోలకాలు

-మంత్రి ఇలాఖాలో అక్రమ ఇసుక దందాను ఆపలేరా..?

2 లో



# విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ..

దీనిని వెంటనే ప్రభుత్వం గుర్తించి బర్డ్ ఫ్లూ ఉన్నదా లేదా, అనేది వెంటనే గుర్తించి నిర్ధారణ చేయాలని ప్రజలు, చికెన్ సెంటర్ యాజమాన్యం కోరుకుంటున్నాను.

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ వైరస్ భయం వణికిస్తోంది. కొన్నివారాలుగా చాలా చోట్ల ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు మరణించాయి. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతోందని నిర్ధారణ కావడంతో పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది. కోళ్లు, గుడ్ల ఎగుమతులు, దిగుమతులను ఆపేసి రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇది చికెన్ లవర్స్‌కు పెద్ద షాకే. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ముక్క లేనిదే ముద్ద దిగదని భీష్మించుకుని కూర్చుంటే అయిపోతారు. సో ఈ విషయంలో కొద్ది రోజులు మీరు జాగ్రత్తగా ఉండాల్సిందే.

బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది.. ఈ కొద్ది రోజులు జాగ్రత్త..

ప్రస్తుతం ఏపీ, తెలంగాణల్లో ఒక్కటే కాదు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. అంతటా ఫారాల్లో పెంచుతున్న కోళ్లు బర్డ్ ఫ్లూతో పెద్ద సంఖ్యలో మరణిస్తున్నాయి. గోదావరి జిల్లాల్లో వేలాది కోళ్ళు చనిపోయాయి. మహారాష్ట్రతో పాటు తెలంగాణలో కూడా బర్డ్ ఫ్లూ కేసులు బైటపడటంతో.. చనిపోయిన కోళ్లనుండి శాంపిల్స్ సేకరించి టెస్టులు చేపట్టారు. పెరవలి మండలం కానూరు గ్రామంలో తీసుకున్న కోళ్ల శాంపిల్స్ లో బర్డ్ ఫ్లూ పాజిటివ్ గా నిర్ధారణ అవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తూర్పుగోదావరి జిల్లా కానూర్, పశ్చిమ గోదావరి సహా అనేక చోట్ల ఇప్పటికే ప్రభుత్వ అధికారులు చికెన్ షాప్ లను మూసి వేయించారు. ముఖ్యంగా ఇప్పటికే బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు. అందుకని ముక్క లేకుండా మాకు ముద్ద దిగదు అనుకునేవాళ్లు ఈ కొద్ది రోజుల వరకూ జాగ్రత్తగా ఉండితీరాలని పశుసంవర్ధక శాఖ అడ్వైజరీ జారీ చేసింది.

ఇలా చేస్తే బర్డ్ ఫ్లూ సోకే అవకాశం..

బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. ఎక్కువగా కోళ్ళనుండి వ్యాప్తి చెందే అవకాశముంటుంది. బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు గడిపినా.. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశముంటుంది. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోయే అవకాశముంటుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడంద్వారా ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదముంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా వున్న నేపథ్యంలో చికెన్ తినకుండా వుండటమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

బర్డ్ ఫ్లూ అంటు వ్యాధి కాదు.. ఈ లక్షణాలుంటే జాగ్రత్త..

బర్డ్ ఫ్లూ అనేది అంటువ్యాధి కాదు. ఒకరి వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపించదు. కానీ జంతువులు, పక్షుల నుంచి మనుషులకు మాత్రం వ్యాపిస్తుంది. పక్షుల్లో ఇది మరణాలకు దారితీస్తుంది. అలాగే మనుషుల్లో కూడా సమయానికి వైద్యం అందకుంటే ఇది ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించగానే వైద్యసహాయం పొందడం ఉత్తమం. బర్డ్ ఫ్లూ సోకితే 2 నుండి 6 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం, జలుబు, ముక్కుకారడం, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది, ముక్కు మూసుకుపోవడం, గొంతునొప్పి, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు

పోలీసింగ్ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్‌లను అందజేశారు. 10 డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్ ఎనలైజర్, 60 కంప్యూటర్ ట్యాబ్‌లు, 02 స్పీడ్ లేజర్ గన్స్, ఇతర పరికరాల తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో అందుబాటులో తీసుకొచ్చినట్లు తెలిపారు.ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు సోలార్ బ్లింకింగ్ బారికేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు నిరంతరం డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాని పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోకుండా పోలీస్ శాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ లో భాగంగా కేసుల విచారణ, డయల్ 100 కాల్స్ స్పందనతో పాటు వీడియో, ఫోటోగ్రాఫీ ఎవిడెన్స్ వచ్చే విధంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు కొత్తగా రెండు కంప్యూటర్ ట్యాబ్ లు అంజేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా వేసేందుకు డిజిటల్ కెమెరాలు ఉపయోగించాలని పోలీస్ అధికారులు సూచించారు. రహదారులపై వేగంగా దూసుకెళ్తున వాహనాలను కట్టడి చేసేందుకు స్పీడ్ లేజర్ గన్స్ ను ఖమ్మం రూరల్ , వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తూ..అసాంఘిక కార్యాకాలపాలు, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల కట్టడికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.




### కూసుమంచి మండలం లో

# ఇసుక మాఫియా దందా.?

**కూసుమంచి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలో ఖమ్మం –సూర్యాపేట హైవే లోని హట్యా తండా గ్రామం వద్ద గల పాలేరు ఏటి నుండి ఇసుక దందా నడుస్తున్న పట్టించుకోని రెవెన్యూ, పోలీస్, మైనింగ్, అధికారు లు గత కొన్ని ఏళ్లుగా కూసుమంచి తిరుమలాయపాలెం నేలకొండపల్లి మండలాలకు చెందిన కొందరు ఇసుక మాఫియా దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తు న్నారు. అయినా రెవెన్యూ, పోలీస్, మైనింగ్, అధికారు లు చూచి చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పాలేరు ఏటి నుండి పలు అడ్డాలలో ఈ మూడు మండలాల నుండి ఇసుక అక్రమంగా రవాణా అవుతుంది. ఉచితంగా దొరికే ఇసుకను ఇసుక మాఫియా రూ,5వేల వరకు విక్రయిస్తూ ఒక ట్రక్కుకు 2వేలు లాభం ఉండేటట్లు రోజుకు 100 ట్రక్కులను తరలిస్తున్నారు.నాయకన్ గూడెం కు చెందిన ఓ వ్యక్తి తన పొలంలోని ఇసుకను విక్రయించగా ఏటిలోని ఇసుకను ఆంధ్ర గుత్తిదారులకు విక్రయించి సొమ్ము చేసుకోవడం గమనార్హం .ఇంత పెద్ద మొత్తంలో ఇసుక మాఫియా చెలరేగుతున్న పగలు, రాత్రి అనే తేడా లేకుండా ట్రాక్టర్లు రోడ్డుపైనే తిరుగుతున్న, ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోవడం లేదు మంత్రి ఇలాఖాలో ఇలా ఇసుక మాఫియా రెచ్చిపోతుంటే పట్టించుకునే అధికారులు లేరా అంటూ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇసుక కావాలంటే కొందరి పర్మిషన్ తీసుకొని తీసుకురావాలి లేదా ఇతరుల నుండి ఇసుక కొనుగోలు చేస్తే ఇసుక మాఫియా కొందరు వ్యక్తులు పోలీస్, రెవెన్యూ, మైనింగ్, అధికారులకు పట్టిస్తున్నారు. దొంగే. దొంగ దొంగ అన్న చందంగా ఇసుక మాఫియా కూసుమంచి మండలంలో రెచ్చిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ గృహాలకు ఉచితంగా ఇసుక తోలాలని నిర్ణయించి ఇసుక మాఫీ చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రకటించిన ఇప్పటివరకు పాలేరు నియోజకవర్గంలో అది అమలు కాకపోవడం సోచనీయం ఇప్పటికైనా మూడు శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు చేసి ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తారో లేదో వేచిచూడాలి.

### నగరాన్ని పరిశుభ్రంగా

# తీర్చిదిద్దాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి



జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికలు -2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేయుటకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్ షాప్ వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఫిబ్రవరి 17 మధ్యాహ్నం 2.00 గంటల లోపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నందు సీల్డ్ కొటేషన్ లు సమర్పించి, ఫిబ్రవరి 19న సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలు ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మల్లీడి నర్సయ్య దశ దిన కర్మ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి



కూసుమంచి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో చేగొమ్మ గ్రామం నందు ఈనెల 3వ తారీకు నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లీడి సత్యనారాయణ తండ్రి నర్సయ్య చనిపోగా దశ దిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామ కృష్ణ, మాజీ సీడీసీ చైర్మన్ జూకూరి గోపాలరావు,నెలకొండ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కరాటే ఛాంపియన్షిప్ లో వైరా విద్యార్థుల ప్రతిభ

కారేపల్లి, ఫిబ్రవరి 13,ప్రజా జ్యోతి:

: వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన జాతీయ , అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో వైరా కరాటే మాస్టర్ రఘు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్ సిల్వర్ గోల్డ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధ కళని, పూర్వకాలంలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి చేసే సాధనాలలో ఒకటని అన్నారు. కరాటే లో వైరా విద్యార్థులు సాధించిన ప్రతిభను గుర్తి తెలుసుకున్న ఉన్నతాధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ రఘును అభినందించారు.

# గురుకులాల పనివేళలు మార్చాలి...

### టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి:

గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ మరియు టి. పి. టి.ఎఫ్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. ఆ సందర్భంగా మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జీపిఎఫ్, జీఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో జి. వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి విద్యారంగం,




ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి ఎమ్మెల్సీ గా అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

మహమ్మద్ మౌలానా

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు- దండి సురేష్

ఘనంగా గ్రామ శాఖ మహాసభలు



కూసుమంచి ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) గిగోళ్ళపల్లి గ్రామ శాఖ మహాసభ బుధవారం సాయంత్రం పార్టీ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ గుండె వంగు మల్లేష్ అధ్యక్షతన గిగోళ్ళపల్లి గ్రామంలోని (అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి ప్రాంగణం) లో జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మూలాన, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి గిగోళ్ళపల్లి గ్రామం నుండి ఎంపీటీసీ, సర్పంచ్ ల స్థానాలకు పోటీ చేసేందుకు సమాయత్తం కావాలని, కలిసివచ్చే పార్టీలతో పోటీ చేసి గెలుపొందాలని, అమర్ జీవి వెంకటరెడ్డి



ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, పార్టీ మండల కార్యదర్శి భూక్య నరసింహ, సహాయ కారదర్శి జిల్లా లింగయ్య, నాయకులు కత్రోజు పాండు రంగాచారి, సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, సత్యం, అల్లి వెంకటేష్, జిల్లా నాగరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, రైతు సంఘం నాయకులు రామ్ కోటి, జగన్, జిల్లా నాగరాజు, జిల్లా సైదులు, నరేష్ రెడ్డి, తేలు వెంకన్న, తురక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తాపడి యువకుడు మృతి.

కారేపల్లి, ఫిబ్రవరి 13,ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ఇల్లందు - ఖమ్మం ప్రధాన రహదారిలో శాంతినగర్ - సీతారాంపురం మార్గమధ్యలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఫల్టీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలైన దేరంగుల సాయి మృతి చెందాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రహదారి మార్గంలో కారు వెళుతున్న క్రమంలో కుక్కలు అడ్డు రావడంతో, వాటిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో దేరంగుల సాయి (30) అనే యువకుడికి తీవ్రగాయాలు కాగా అతనిని స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్థితి విషమించి సాయి మృతి చెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.. ఖమ్మం నుంచి ఇల్లందుకు వస్తుండగా ఈ కారు ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడు ఇల్లందు మండల బీఆర్ఎస్ నాయకులు దేరంగుల పోశం కుమారుడు. దీనికి సంబంధించి కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

